తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

పేజీలు : 12

Follow :




## తాగునీటి సమస్య రాకుండ

# పైప్‌లైన్ నిర్మాణం

### మంత్రి జూపల్లి కృష్ణారావు



వీపనగండ్ల, ఫిబ్రవరి 27 (జనం సాక్షి ) వేసవిలో తాగునీరు సమస్య ఉండకుండా చర్యలు చేపట్టిన్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం నాడు వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. ఈ సందర్భంగా రాబోయే వేసవికాలంలో తాగునీరు సమస్య లేకుండా 40 లక్షల రూపాయలతో పైప్ లైన్ నిర్మాణా నికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాబోయే వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి తాగునీరు సమస్య లేకుండా అధికారులు ప్రణాళిక ప్రకారం మంచినీరు అందించాలని తెలిపారు. మహిళా సంఘం భవన నిర్మాణానికి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు రాష్ట్రంలో ఎలాంటి ఎన్నికలు వచ్చినా అధికారం కాంగ్రెస్ పార్టీకి అప్పగిస్తున్నారని అన్నారు.ఎన్నికలలో ప్రజలు ఇస్తున్న తీర్పును దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ పేద,మధ్యతరగతి ప్రజల సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి నరసింహ, గ్రామ సర్పంచ్ బండారు రాముడు, ఉప సర్పంచ్ తడకల రంగమ్మ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట రాజయ్య,చక్ర వెంకటేష్, అఖిల్ పాషా,శేఖర్,తంగేడి స్వాములు,హుస్సేన్ బండారి,జుర్రు నరసింహ,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ - ఇంటర్ పరీక్షలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26 (జనంసాక్షి): ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల నిర్వహణను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా పరిశీలించారు.

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కొనసా గుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లాంగ్వేజ్ మొదటి పేపర్ పరీక్షా ప్రక్రియను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా సజావుగా నిర్వహించా లని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో తరగతి గదులను సందర్శించి, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాస్తున్నారా అనే అంశాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు తాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అని జిల్లా ఇంటర్మీడియెట్ అధికారిని ప్రశ్నించారు.

పరీక్షా కేంద్రంలో మొత్తం 197 మందికి గాను 193 అంది విద్యార్థులు హాజరు కాగా నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ కలెక్టర్ కు వివరించారు. సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అని తనిఖీ చేసి, కంట్రోల్ రూం నుండి ప్రతి పరీక్షా గదిని పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా నేడు జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లాంగ్వేజ్ మొదటి పేపర్ పరీక్షా కు 5968 మంది విద్యార్థులకు గాను 5806 మంది విద్యార్థులు నేటి పరీక్షకు హాజరు కాగా 107 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్లు బదిలీలు

- మెదక్ జిల్లా కలెక్టర్‌గా ప్రతిమాసింగ్
- నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్
- జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26 (జనం సాక్షి): రెండు సంవత్సరాల క్రితం మెదక్ అడిషనల్ కలెక్టర్‌గా పనిచేసిన ప్రతిమా సింగ్ మళ్ళీ అందరం కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం... కలెక్టర్ ను కలిసి వెల్కమ్ చెప్పిన జర్నలిస్టులు: మీడియా ప్రతినిధులు,జిల్లా అభివృద్ధికి సహకరించాలని... మనం అందరం కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. కలెక్టర్ ఛాంబర్ లో తనను కలసిన మెదక్ జర్నలిస్టులతో కలెక్టర్ ప్రతిమా సింగ్ కొద్ది సేపు మాట్లాడారు. జిల్లా సబ్ కలెక్టర్ గా ఇక్కడ పనిచేసిన అనుభవం తో జిల్లా అధికారుల టీం వర్క్ తో జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచుతా నాని దీమావ్యక్తం చేశారు. సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులను కలెక్టర్ కోరారు. జర్నలిస్టులు శాలువా తో సన్మానించి, పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, కంది, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, రాజశేఖర్, సురేందర్ రెడ్డి, ఊశయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిమా సింగ్ రావడం... మెదక్ కు వరమా...!!

నీతి నిజాయితీకి మరో పేరు... మెదక్ పట్టణ అభివృద్ధికి అడీషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) కు పనిచేసినప్పుడు ఆమె పనితీరు అద్దం పడుతుంది. మెదక్ సబ్ కలెక్టర్ గా మొదటి పోస్టింగ్ మెదక్ లో పనిచేశారు. పైరవీలకు తావులేకుండా ప్రతిమా సింగ్ మెదక్ లో పనిచేశారు. మెదక్ ఖిల్లా అభివృద్ధి కోసం అనేక మార్లు ఖిల్లాపైకి వెళ్ళి ప్రభుత్వ డబ్బు నయాపైసా ఖర్చు కాకుండా ఆనాటి పాలకులు అడ్డుకున్నా, మెదక్ రాచవీడు ఖిల్లా వెలిగేలా తీర్చిదిద్దిన తీరు ఆమెకే దక్కింది.

**నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్**

నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26(జనం సాక్షి):నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బదిలీ అయ్యారు. ఆమెను ప్రభుత్వం రాష్ట్ర *మిగతా 10లో..*

# కుక్కల దాడిలో మేక పిల్లలు మృతి



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 26 : చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో వ్యవసాయ బావి వద్ద పెన్సింగ్ లో ఉన్న రెండు మేక పిల్లలపై కుక్కలు దాడి చేసి హతమార్చిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. బాధిత మేకల కాపరి రాసూరి లింగం తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారి మాదిరిలాగా తన వ్యవసాయ బావి వద్ద పెన్సింగ్ లో ఉంచిన మేక పిల్లలను వెళ్లి చూసేసరికి కుక్కలు దాడి చేసి హతమార్చినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. కుక్కల బెడద నుండి పశు వులను కాపాడాలని కోరారు.

# ఖేడ్ అభివృద్ధిపై కేంద్ర మంత్రితో ఎంపీ సురేష్ భేటీ



నాగల్గిద్ద ఫిబ్రవరి 26 (జనం సాక్షి) ఢిల్లీలోని కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి కార్యాలయంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే 161(బి) నిజాంపేట్ - నారాయణఖేడ్ మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు రూ.520 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు కొనసాగుతున్న విషయంపై మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, కర్ణాటక బోర్డర్ నుండి బీదర్ వరకు మిగిలిన 8 కిలోమీటర్ల రహదారికి కూడా నిధులు మంజూరు చేసి, 161(బి) హైవేతో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక నూతన నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కేంద్రం నుండి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ అంశాలపై కేంద్ర మంత్రి నితిన్ గాడ్కరి సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## ఆడపడుచుకు పుట్టింటి సారే

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి26 జనంసాక్షి
వనపర్తి పట్టణం 13వ వార్డులోని గర్భిణిలకు పుట్టింటి సారే కన్నుల పండువగా జరిగింది. వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో పురుడు పోసుకున్న ఆడపడుచులకు పౌష్టికాహారశీ,క్యాల్షియం, ఐరన్ వంటి మందులు సక్రమంగా ఇవ్వాలని అంగన్వాడీ సిబ్బందిని కౌన్సిలర్ కోరడం జరిగింది. పురుడు పోసుకున్న పదిమంది ఆడపడుచులకు స్థానిక కౌన్సిలర్.బొడ్డుపల్లి పరశురాం పుట్టింటి సారె అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ సతీమణి సరిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం సతీమణి, ప్రవీణ్ సాగర్ విక్కి బన్నీ అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి టీచర్ ఆయమ్మ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఐజ మున్సిపాలిటీలో 15 వార్డులో పర్యటించిన కౌన్సిలర్ గోరంట్ల సులోచనమ్మ ఏఈ

అలంపూర్ ఫిబ్రవరి 26(జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా: అలంపూర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు, ఐజ మున్సిపాలిటీ 15 వార్డులో పర్యటిస్తూ వార్డులో నెలకొన్న సమస్యలపై స్థానిక మున్సిపల్



ఎఇ రాజశేఖర్‌తో చర్చించారు. 15 వార్డులో సిసి రోడ్లు, మరుగుదొడ్లు, డ్రైనేజీ సమస్యలుపై ఎఇ రాజశేఖర్‌తో చర్చించారు. ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్లు, మరుగుదొడ్లు, డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం అధికారుల కు తెలియజేసి సమస్యల పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సులో చనమ్మ ఎర్రన్న శేఖర్ రాజు మున్సిపల్ సిబ్బంది. నాగరాజు వార్డ్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులు

అడ్డాకుల ఫిబ్రవరి 26(జనం సాక్షి)
మండల కేంద్రంలో గురువారం వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పీఎం శ్రీ ఉన్నత పాఠశాల అడ్డాకుల ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం ప్రేరణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రసిద్ధ కవి, రచయిత పల్లెర్ల రామమోహన రావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ పి. లక్ష్మణ్, కెరీర్ గైడ్ కుమారి ఖాజబేగం విచ్చేశారు. తెలుగు పుస్తక రచయితలలో ప్రముఖులైన పల్లెర్ల రామమోహన రావు మాట్లాడుతూ రామాయణం ఆధారంగా విద్యార్థులు ఎలాంటి మంచి అలవాట్లు అలవర్చు--కోవాలో ఆయన విద్యార్థులకు తెలియజేశారు. కుమారి ఖాజబేగం సాధారణ స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన క్రమాన్ని వివరిస్తూ పదవ తరగతి తర్వాత కెరీర్ గైడెన్స్ గురించి ఆమె తెలిపారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ పి. లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మంచి పనులు చేయాలి. ఎలాంటి పనులు చేయకూడదు, మనిషన్నవాడు ఏ విధంగా బ్రతుకాలి మొదలైన విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. అతిథులుగా విచ్చేసిన వారిని ఎంఈఓ ప్రకాష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాల బందోబస్తు పరిశీలించిన జిల్లా ఎస్పీ

మహబూబ్‌నగర్ ఫిబ్రవరి 26 (జనం సాక్షి): జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా ఈ రోజు రెండవ సంవత్సరం (సెకండ్ ఇయర్) పరీక్ష నిర్వహణ జరుగుతున్న నేపథ్యంలో, మహబూబ్‌నగర్ టౌన్‌లోని ప్రభుత్వ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ సందర్శించారు. జిల్లా ఎస్పీ పరీక్ష కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలని, అపోహలు లేదా రూమర్లు నమ్మవద్దని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ పాల్గొన్నారు.





## మున్సిపల్ చైర్మన్‌గా కూన వనిత సంతోష్ కుమార్ బాధ్యతలు

సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి,26 (జనం సాక్షి)
సంగారెడ్డి మున్సిపల్ నూతన చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన కూన వనిత



సంతోష్ కుమార్ వైస్ చైర్మన్ గా షేక్ షఫీ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యత స్వీకరానికి సాంప్రదాయ పద్ధతులతో కులమతాలకు అతీతంగా ప్రత్యేక ప్రార్థనలతో హిందూ, ముస్లిం, క్రైస్తవుల ,సిక్కు మత పెద్దలతో సంప్రదాయ పద్ధతులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరయ్యారు. నూతన చైర్మన్ వైస్ చైర్మన్‌లకు టీజీఐసీ కార్పొరేషన్ చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయాలని అన్నారు. పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని వారికి సూచించారు. నూతన చైర్మన్ వైస్ చైర్మన్ లను కౌన్సిలర్ లు బంధుమిత్రులు వారికి అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జార్జ్, జూలకంటి ఆంజనేయులు కూన వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## పున్న ధనుష్ జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ

జడ్చర్ల, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):
పట్టణంలోని సిగ్నల్ గడ్డ వద్ద దివంగత పున్న ధనుష్ 2వ నెల మాసికాన్ని పురస్కరించుకుని గురువారం ధనుష్ తల్లి దండ్రులు మాజీ వార్డు సభ్యులు పున్న సుధా కాశీ విశ్వనాథ్ కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఉప సర్పంచ్ డి. శ్రీనివాసులు, మాజీ మూడ డైరెక్టర్ వై.జి. ప్రీతం, నాయకులు ఎం. కృష్ణా రెడ్డి, శాగ రవి కుమార్ యాదవ్, ప్రణీత్, కుటుంబ సభ్యులు పాల్గొని ధనుష్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాట సారులకు అన్నప్రసాద వితరణ చేశారు.




## నాగర్ కర్నూల్ మున్సిపల్ నూతన పాలకవర్గం బాధ్యతలు




నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం హిందూ, మైనారిటీ, క్రిస్టియన్ మత పెద్దల ఆశీర్వాదంతో భాధ్యతలు స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా. కుచ్చుకుళ్ల రాజేష్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ చైర్మన్‌గా తీగల సునేంద్ర కుమార్, వైస్ చైర్మన్‌గా బాదం రమేష్ బాధ్యతల స్వీకారం చేశారు. అనంతరం నూతన కౌన్సిల్ సభ్యులు కూడా తమ తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ పట్టణ అభివృద్ధికి కొత్త పాలకవర్గం సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి,



శుభ్రత, తాగునీరు, రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు పాలకవర్గం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కజ్జం ఉమాపతి**

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరానికి "బెస్ట్ అవైలబుల్ స్కూల్స్" ఎంపిక కోసం అర్హత కలిగిన ప్రైవేట్ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కజ్జం ఉమాపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఎంపిక ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొంది కనీసం 6 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ప్రైవేట్ పాఠశాలలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకునే పాఠశాలలు స్టేట్ లేదా సెంట్రల్ బోర్డు గుర్తింపు పొందివుండాలి. గత 5 సంవత్సరాలలో 7వ మరియు 10వ తరగతుల్లో కనీసం 90 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు చేసి ఉండాలి. అలాగే 50 శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. పాఠశాలలలో విశాలమైన తరగతి గదులు, క్రీడా ప్రాంగణం, విద్యార్థులకు తగిన సౌకర్యాలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అనుభవజ్ఞులైన అర్హత కలిగిన బోధనా సిబ్బంది, 50 శాతం కంటే ఎక్కువ సాధారణ సిబ్బంది ఉండాలని నిబంధనలు పేర్కొన్నాయి.ఆసక్తి మరియు అర్హత కలిగిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు తమ సంబంధిత ధృవపత్రాలతో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం, ఎస్-1, కలెక్టరేట్ సముదాయం, రెండవ అంతస్తు, నాగర్ కర్నూల్ లో మార్చి 25లోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక జిల్లా కలెక్టర్/చైర్మన్ గారి అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా నిర్వహించబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి ప్రకటనలో వెల్లడించారు.

# మా స్థలం మాకే ఇవ్వండి మెడికల్ కళాశాల విద్యార్థుల మొర

**మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ కోసం స్థలం కేటాయించోద్దని విద్యార్థుల డిమాండ్**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని కలసి వినతిపత్రం సమర్పించిన విద్యార్థులు**

**సమస్యను కలెక్టర్ కి ఫోన్ ద్వారా వివరించిన మాజీ మంత్రి**



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 26 జనంసాక్షి
మా స్థలం మాకే ఇవ్వండని,వనపర్తి మెడికల్ కళాశాల విద్యార్థులు,ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్నారు.మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ కోసం స్థలం కేటాయించోద్దని విద్యార్థుల డిమాండ్ చేస్తూ, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నీ మెడికల్ కళాశాల విద్యార్థులు కలసి తమ కళాశాలకు, భవిష్యత్తు తరాలకు వైద్య సహాయ,వసతుల కోసం 51ఎకరాల స్థలం కేటాయించి, భావితరాల భవిష్యత్తుకు పునాది వేసినారని అన్నారు.ప్రభుత్వం ఇటీవల మా కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించాలని 8ఎకరాల స్థలం కేటాయించి నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందని,ఇట్టి ఆవరణలో ఇతర నిర్మాణాలు చేపడితే మా కళాశాలకు సంబంధించిన అన్ని వసతులకు అంతరాయం కలిగి మా విద్యార్థులకు,సిబ్బందికి ఇబ్బంది అవుతుంది అని విజ్ఞప్తి చేశారు.స్పందించిన మాజీ మంత్రి వెంటనే కలెక్టర్ కి ఫోన్ ద్వారా సమస్యను వివరించి,విశాల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని అనాడు 51ఎకరాల స్థలం మెడికల్ కళాశాల కోసం కేటాయించడం జరిగిందని, కళాశాల ఆవరణలో, ఇతర నిర్మాణాలు చేపట్టడం ద్వారా, మెడికల్ కళాశాల ప్రమాణాలు పెంచడానికి, అడ్డంకి అవుతుందని వెంటనే యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి వేరే స్థలములో కేటాయించి, విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో మెడికల్ కళాశాల విద్యార్థులు, బిఅరెస్ నాయకులు, నందిమల్ల.అశోక్,హేమంత్ ముదిరాజ్ ,నీలస్వామి, మహేశ్వర్ రెడ్డి, స్టార్.రహీమ్, వెంకట్ సాగర్,చిట్యాల.రాము, మంద.రాము తదితరులు ఉన్నారు.



## తెల్లరాళ్లపల్లి తాండలో శ్వేతాచల శ్రీనివాస విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### ధ్వజస్తంభ ప్రతిష్ఠ-స్వామివారి కల్యాణోత్సవం

### హాజరైన త్రిదండి రామానుజ జీయర్ స్వామి

వనపర్తి/పానుగల్ ఫిబ్రవరి 26 జనంసాక్షి
పానుగల్ మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త రాజు నాయక్ ఆధ్వర్యంలో గురువారం శ్రీశ్రీశ్రీ శ్వేతాచల శ్రీనివాస విగ్రహ, శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి ప్రతిష్ట ను త్రిదండి అహోబిలం రామానుజ జీయర్ స్వామి చేతులమీదుగా విగ్రహ ప్రతిష్టతో పాటు ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాన్ని గిరిజన వాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.అనంతరం గిరిజన నాయకులు మహిళలు యువకులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వారం రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. అదేవిధంగా వెంకటేశ్వర స్వామి,పద్మావతి దంపతులకు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.అనంతరం త్రిదండి రామానుజన్ జీయర్ స్వామి భక్తులకు తన ప్రవచనాలతో పరవశింప జేశారు.స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, తాండ వాసి ఇస్నాపూర్ కౌన్సిలర్ వెంకటేష్ నాయక్, మాజీ ఎంపీపీలు శ్రీధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, కమలేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి రవికుమార్, సర్పంచులు ఉషా లింగ్యానాయక్, హేమాద్రి నాయుడు,జంబులయ్య మాజీ సర్పంచ్ లు నీలమ్మ రాజు నాయక్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెబ్బేటి వీర సాగర్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యానాయక్, కాంగ్రెస్ నాయకులు రవి నాయక్,బీఆర్ఎస్ నాయకులు సోమనాథ్ నాయక్, బాబు నాయక్,రమేష్ నాయక్,దాతలు తదితరులు పాల్గొన్నారు.






## చిన్న తాండ్రపాటిలో గడ్డివాము దగ్ధం

అలంపూర్ ఫిబ్రవరి 26(జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో అగ్నిప్రమాదం జరిగింది. శీను అనే రైతు గ్రామ శివారులోని కల్లం దొడ్డిలో నిల్వ ఉంచిన పశుగ్రాసం దగ్ధం సుమారు రూ.50 వేల ఆస్తి నష్టం. జరిగిందని. ఒక ప్రకటనలో చెప్పారు.

## స్వపరిపాలనలో ఆకట్టుకున్న విద్యార్థులు

కృష్ణ, ఫిబ్రవరి 26 (జనం సాక్షి): కృష్ణ మండలం కున్సీ జిల్లా పరిషద్ హై స్కూల్ లో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు స్వపరిపాలన లో అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించి విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భం గా విద్యార్థులు కలెక్టర్, డి.ఈ.ఓ, మండల విద్యాధికారి, చైర్మన్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి తరగతులకు తామే బోధించారు.కలెక్టర్‌గా శిరీష, డి.ఈ.ఓగా ఐశ్వర్య, మండల విద్యాధికారిగా శంకర్ లింగ, చైర్మన్‌గా పవిత్ర, ప్రధానోపాధ్యాయునిగా కవిత బాధ్యతలు నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మహా దేవి, దివ్య, అక్షయ,నింగమ్మ, అక్షిత, వైష్ణవి, మాధవి, లక్ష్మి, కీర్తి సేవలందించారు. పి.ఈ.టిలుగా పవన్, పవిత్ర; అటెండర్‌లుగా బాబు, తిమ్మ ప్ప, సునీల్, సాయి తదిత రులువ్యవహరించారు. అనంతరం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని బి. సంతోషి, ఉపాధ్యాయులు ఖాసీం అలీ, సత్యనారాయణ రెడ్డి, నరేందర్, నర్సిములు, సౌమ్య, స్వాతి, గీత, నగేష్, ఆరిఫ్, రాధిక, సుదర్శన్ పాల్గొన్నారు.






## సాహస వీరుడు సావర్కర్ బిజెపి

నారాయణపేట ఫిబ్రవరి 26(జనం సాక్షి):స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన దామోదర సావర్కర్ సాహస వీరుడని బిజెపి నాయకులు పేర్కొన్నారు. గురువారం వీరసవర్కర్ వర్ధంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య కేంద్ర ప్రభుత్వ న్యాయవా ది.రఘువీర్ యాదవ్, పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శినక్కసత్యనారాయణ.జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ సీనియర్ నాయకులు.నాయకులు జిలక్మి కాంత్,డి.మల్లేష్, బాబు, రఘు,దొండే నర్సింహా,చలపతి, కుర్వ శ్రీనివాస్,కిరణ్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లు బదిలీలు

ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది.ఆమె స్థానంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను నారాయణపేట జిల్లా కలెక్టర్ గా నియమించింది. పట్నాయక్ జిల్లా కలెక్టర్ గా తనకంటూ ఒక ముద్ర వేసుకుని ప్రజల మన్ననలు పొందారు.కాగా నారాయణపేట జిల్లా కలెక్టర్ గా నియమితులైన 2017 ఐ ఏ ఎస్ క్యాడర్ ప్రతీక్ జైన్ భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పని చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించా రు.ప్రస్తుతం బదిలీ లో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ గా నియమ తులయ్యారు.

### జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 26 (జనం సాక్షి);**
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్ నియామకం అయ్యాడు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంలో ముందుండటమే కాక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని పేరుగాంచిన అధికారి రిజ్వాన్ బాషా షేక్. జనగామ జిల్లా కలెక్టర్ గా రిజ్వాన్ బాషా షేక్ రెండేళ్లు పూర్తి చేసుకుని జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈనెల 27న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్న రిజ్వాన్ బాషా షేక్ తన విధి నిర్వహణలో అంకితభావం కలిగిన అధికారిగా పేరుగాంచారు. ఈ నెల 27 న జిల్లా కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేత

సంగారెడ్డి, ఫిబ్రవరి 26 (జనం సాక్షి)
మిషన్ భగీరథ పరిధిలోసింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100 ఎంఎల్డీ నీటి శుద్ధి కర్మాగారంలో ఫిల్టర్ బెడ్ మరమ్మత్తు పనులు చేపడుతున్న కారణంగా 27-02-2026 (శుక్రవారం) 28-02-2026 (శనివారం) తేదీలలో నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో మునిపల్లి, కోహిర్, ఝరాసంఘం , జహీరాబాద్, మొగుడంపల్లి, సంగారెడ్డి, కంది, సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్, అమీన్పూర్, పటాన్‌చెరు మున్సిపాలిటీలు మరియు మండలాల పరిధిలో నీటి సరఫరా నిలిచి పోతుందని ఆమె తెలిపారు. మరమ్మతు పనులు పూర్తైన వెంటనే సాధారణ నీటి సరఫరా పునరుద్ధరించ బడుతుందని పేర్కొన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## నేడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పర్యటన



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 26 : చేర్యాల పట్టణ కేంద్రంలో నేడు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. మున్సిపల్ కార్యాలయంలో మధ్యాహ్నం 12.45 గంటలకు జరిగే నూతనంగా ఎన్నికైన పాలక వర్గం పదవి బాధ్యతల స్వీకరణ, మధ్యాహ్నం 1.30 గంటలకు పీఎంఆర్ గార్డెన్ లో చేర్యాల పట్టణం, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల వారికి సీఎం ఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు తెలిపారు.



## హిందుత్వ" సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన ప్రముఖ వ్యక్తి వీర సావర్కర్

నారాయణపేట ఫిబ్రవరి 26(జనం సాక్షి):
హిందుత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన ప్రముఖ వ్యక్తి వీర సావర్కర్ అని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్ అన్నారు. గురువారం నారా యణపేట జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ చౌరస్తాలో వీరసావర్కర్ వర్ధంతి వేడు కలను విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చౌరస్తాలో ఉన్న సావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వీర సావర్కర్ 1883 సంవత్సరం నాసిక్ సమీపంలోని భాగూర్ గ్రామంలో జన్మించాడన్నారు. వీర సావర్కర్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, రాజకీయ నాయకు డన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవ కార్యకలాపాలు చేశాడని తెలిపారు. అభినవ భారత్ అనే విప్లవ సంస్థను స్థాపించాడనీ పేర్కొన్నారు. బ్రిటిష్ కు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితాన్ని కూడా గడిపాడని తెలిపారు. వీర సావర్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో మురళీ భట్టడ్, రవికుమార్ గౌడ్, అరవింద్, కడుదాస్ ప్రవీణ్, శ్రవణ్, మ్యాతరి ఆకాష్, చక్రి, భోగం అన్వేష్, గిరీష్, బాలరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల నాల్గవ రోజు దీక్షకు మద్దతు పలికిన బిజెపి నాయకులు




నారాయణపేట ఫిబ్రవరి 26(జనం సాక్షి): న్యాయవాద పరిరక్షణ చట్టం అమలు కొరకై గత నాలుగు రోజులుగా నారాయణపేట కోర్టు ముందు దీక్షలు చేస్తున్న న్యాయవాదులకు నాలుగవ రోజు గురువారం బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు.బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య నాయ కత్వంలో బిజెపి కార్యకర్తలు సంఘీభావం తెలిపి మద్దతు తెలిపినారు. సందర్భ ంగా న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర ప్రభుత్వం న్యాయవాది రఘువీర్ యాదవ్ రాష్ట్రం నలుమూలల నుండి ఫెడరేషన్ బార్ అసోసియేషన్ పిలుపుమేరకు అన్ని కోర్టుల పరిధిలో నుండి రోడ్డెక్కి పాద యాత్రలు చేస్తున్న న్యాయవా దులకు పాదయాత్రలకు మద్దతుగా నారాయణపేట బార్ అసోసి యేషన్ అధ్యక్షు డు దామోదర్ గౌడ్ ఆధ్వ ర్యంలో నాలుగు రోజులుగా దీక్షలు కొనసాగిస్తున్నారని అన్నారు. దీక్షలో ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి కోట కొండ సీతారామారావు కురుమన్న గౌడ్ టి రామ చంద్రయ్య లక్ష్మీపతి గౌడ్ కే నరసి ంహులు క్రాంతి కుమార్ సంజన లక్ష్మీనారాయణ కృష్ణ పాల్గొనగా ఉదయము కాళేశ్వరం నాయకత్వంలో రాములు మోహన్ యాదవ్ మహేష్ యాదవులు పాద యాత్రకు బయలుదేరి వెళ్ళారు.సంఘీభావం తెలిపిన వారిలో బిజెపి నాయకులు కృష్ణ, లక్ష్మీకాంత్, బాబు,మల్లేష్,నక్క సత్యనా రాయణ,చలపతి,కు ర్వ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 26 : చేర్యాల మండల పరిధిలోని అర్జున్ పట్ల గ్రామ వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా గురువారం అక్రమంగా ఇసుకను మూడు ట్రాక్టర్ల లో తరలిస్తుండగా వాటిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చేర్యాల గూడ అపూర్వరెడ్డి తెలిపారు. ఎస్ఐ మాట్లాడు తూ.. అనుమతి లేకుండా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాజకీయంగా ముదిరాజ్ బిడ్డలు ఎదగడం గర్వకారణం



జడ్చర్ల, ఫిబ్రవరి 26 (జనంసాక్షి): రాజకీయంగా ముదిరాజ్ బిడ్డలు ఎదగడం గర్వకారణమని మన ముదిరాజ్ మహాసభ నాయకులు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్ లో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు మన ముదిరాజ్ మహాసభ జడ్చర్ల తాలూకా కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ మేరకు గురువారం ముదిరాజ్ ముద్దుబిడ్డ, మహబూబ్ నగర్ నూతన మేయర్ మమత శ్రీనివాస్ ముదిరాజ్ లతో పాటు నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ కార్పొరేటర్లు ఆంజనేయులు ముదిరాజ్, యాదయ్య ముదిరాజ్, కిషోర్ ముదిరాజ్, ధర్పల్లి సువర్ణ హరికృష్ణ ముదిరాజ్, ఏ. లక్ష్మి నరేష్ ముదిరాజ్ లను మహాసభ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మన ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల నరసింహులు ముదిరాజ్, జడ్చర్ల తాలూకా అధ్యక్షులు గుండెమోని శేఖర్ ముదిరాజ్, తాలూకా ఉపాధ్యక్షులు సున్నపు లక్ష్మయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పోలమోని రవి ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు హనుమాన్ ముదిరాజ్, జడ్చర్ల టౌన్ ప్రధాన కార్యదర్శి పద్మ కృష్ణ ముదిరాజ్, సహాయ కార్యదర్శి రాజు ముదిరాజ్, జిల్లా నాయకులు కంచనపల్లి చెన్నయ్య ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ బిడ్డలు రాజకీయంగా ఉన్నత పదవులను అధిష్టించడం గర్వకారణమని, భవిష్యత్తులో వీరు ప్రజలకు మరిన్ని ఉన్నతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం



కొండాపూర్, ఫిబ్రవరి 26 (జనం సాక్షి) మండలంలోని తొగర్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా నస్రీన్, డిప్యూటీ కలెక్టర్‌గా ముస్కాన్, జిల్లా విద్యాధికారిగా భరత్, డిప్యూటీ ఈఓగా సంజయ్, సుమయ్య మండల విద్యాధికారిగా దినేష్, ప్రధానోపాధ్యాయులుగా లక్ష్మణ్, పి ఈ టి షాహిద్ లు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు ఒకరోజు విద్యా బోధన చేశారు. బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు దశరథ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఎంఈఓ దశరథ్ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిద్దిపేట పురపాలక సంఘం వార్షిక బడ్జెట్ 181.99 కోట్లు




సిద్దిపేట బ్యూరో(జనంసాక్షి) సిద్దిపేట పురపాలక సంఘంలో జరిగిన బడ్జెట్ సమావేశాలకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం మున్సిపల్ చైర్పర్సన్ కడవెర్గు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు మరియు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట్రావ్ బడ్జెట్ ప్రసంగము చేయగా కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు గురువారం ఆమోదించడం జరిగింది.

**2026-2027 బడ్జెట్ వివరాలు ..**

2026-2027 సంవత్సరానికి సంబందించిన 181.99 కోట్ల అంచనాల బడ్జెట్ ను మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు సమావేశ మందిరంలో ప్రవేశపెట్టగా పాలకవర్గం సభ్యులు ఏకగ్రీవంగా తమ ఆమోదాన్ని తెలియజేసారు. మొత్తము అంచనా వేసిన ఆదాయం 2026-27 సంవత్సరానికి గాను రూ 181 కోట్ల 99 లక్షల 50 వేలు కాగా 2026 -27 ఆర్థిక సంవత్సరానికి చేయబోయు అంచనాల వ్యయం 181 కోట్ల 93 లక్షలు. మిగులు వ్యయం 6.10 లక్షలు.

మొత్తము సాధారణ ఆదాయం 52.96 కోట్లుగా కేటాయించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీ 2026-27 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను ప్రతిపాదించడం జరిగింది. వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిశీదకు సిద్దిపేట మున్సి పల్ ఛైర్పర్సన్ ,పాలకవర్గం సభ్యులకు, అధికారులకు అభినందనలు తెలియజేశారు.

## పదవ తరగతి విద్యార్థుల తల్లితండ్రుల ప్రత్యేక సమావేశం

### ప్రీ ఫైనల్ పరీక్షల ఫలితాల వెల్లడి,విశ్లేషణ

మల్దకల్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి) పరీక్షలు ప్రారంభానికి 15 రోజుల సమయం ఉందని,పరీక్షకు మధ్యన 4 నుండి 5 రోజుల గ్యాప్ ఉండడం వలన సరి అయిన ప్రణాళికను తయారు చేసుకొని,చిత్త శుద్ధితో అమలు పరిస్తే 100 శాతం లక్ష్యం చేరుకోవడం సులభతరం అవుతుందని పాఠశాలప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. గురువారం అమరవాయిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రీ ఫైనల్ పరీక్షల్లో 89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు ఫలితాలు విశ్లేషించారు.
పరీక్షల ప్రారంభానికి ముందు ఉన్న 15 రోజుల గ్యాప్ పీరియడ్ లో పరీక్షలు జరుగుతున్న సమయంలో ఉన్న 24 రోజుల గ్యాప్ పీరియడ్ ను సద్వినియోగ పరచుకొనుటకు గానూ అధికారులు సూచించిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను తల్లి దండ్రులకు,విద్యార్థులకు తెలియజేసి వాటిని సమర్థవంతంగా అమలు చేయుటకు సహకరించి ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేయాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ముగిసే వరకు ప్రతి రోజూ మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుందని,ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి 9 వరకు,సాయంత్రం 4.15 నుండి 6.15 వరకు మూడు గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని,సాయంత్రం వేళ ప్రభుత్వం అందిస్తున్న రుచికరమైన స్నాక్స్ సరఫరా చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు విష్ణు,ఋషి రాజు, సరిత, అరుణ, ఆనంద్,ఈరన్నలు పాల్గొన్నారు.



# కౌన్సిలర్ మజ్జిగ సుజిత విశ్వేశ్వర్‌కు సన్మానం



జహీరాబాద్,ఫిబ్రవరి 26(జనం సాక్షి) నూతనంగా 32 వ వార్డు నుండి గెలుపొందిన మజ్జిగ సుజిత విశ్వేశ్వర్ ను వీరశైవ లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు ఆధ్వర్యంలో సన్మానించారు.గురువారం నాడు ఎన్జీవోస్ కాలనీలోని వారి నివాస గృహంలో సుజిత విశ్వేశ్వర్ ను పూలమాలలు వేసి,శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నర్సిములు మాట్లాడుతూ.. పట్టణం నుండి నలుగురు లింగాయత్ లు మున్సిఫల్ ఎన్నికల్లో మున్సిపల్ సభ్యులు గా ఎన్నిక కావడం చాల సంతోషకరమన్నారు.

ఎన్నికైన వారు ప్రజల సమస్యలు,కాలనీ సమస్యలు తీర్చడానికి కృషి చేయాలన్నారు.వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల్లో వుంటూ వారికి అండగా ఉంటే మల్లి మల్లి మీకు ప్రజలు పట్టం కడతారన్నారు. సమాజం కోసం,సమాజ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లింగాయత్ సమాజ్ మహిళా విభాగం జిల్లా గౌరవ అధ్యక్షులు కౌలాస్ అరుణ,అధ్యక్షులు పట్లోళ్ల అరుణ,ప్రధాన కార్యదర్శి గొర్రెగాట్టు శారద,జిల్లా సమాజ్ కోశాధికారి సంతోష్,జహీరాబాద్,ఆందోల్ తాలుక అధ్యక్షులు శివరాజ్,అశోక్,జిల్లా యువజన అధ్యక్షులు మల్లికార్జున్,కార్యదర్శి శ్రీనివాస్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్,శివకుమార్,అన్నపూర్ణ పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో పోలీస్ దర్బార్




నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (జనం సాక్షి): నారాయణపేట జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లోని ఆర్మడ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది,హోం గార్డులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తమ సర్వీస్‌కు సంబంధించి సమస్యలు, హెడ్ క్వాటర్స్ లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, వీక్లీ ఆఫ్, పెండింగ్ బిల్లులు తదితర సమస్యలు, సూచనలు, రోజువారి విధి నిర్వహణ అంశాలను స్వయంగా విన్న ఎస్పీ, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మరియు హోం గార్డుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, పండుగలు మరియు ఎన్నికల సమయంలో వీరి సేవలు అత్యంత ప్రధానమని అన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని సూచించారు.సిబ్బంది సంక్షేమం పట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, వసతి, డ్యూటీ సమయాల వంటి అంశాలను అధికారులకు నేరుగా తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే, ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, రోజువారీ వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక స్థైర్యంపెంపొందించుకోవాలని, అలాగే తమతల్లిదండ్రులను ఫ్యామిలీని బాగా చూసుకోవా లని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.హోం గార్డులు కూడా పోలీసు కుటుంబంలో భాగమేనని, వారి సేవలు అమూల్యమని ఎస్పీ ప్రశంసించారు. క్రమశిక్షణ, సమయపాలన, విధి పట్ల నిబద్ధత ప్రతి ఒక్కరికీ తప్పనిసరి ఉండాలని స్పష్టం చేశారు.ఈ పోలీస్ దర్బార్ కార్యక్రమంలో ఆర్మడ్ రిజర్వ్ అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్, ఆర్‌ఐలు నరసింహ, విజయ్ భాస్కర్, ఆఫీస్ సూపరెంటెంట్ శంకర్ లాల్, ఆర్ ఎస్సై లు శ్వేత, కృష్ణ చైతన్య, శివన్న, ఏ ఆర్ ఎస్సై లు, ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు, హోమ్ గార్డ్ లు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లితండ్రుల ప్రత్యేక సమావేశం



మల్దకల్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి)పరీక్షలు ప్రారంభానికి 15 రోజుల సమయం ఉందని,పరీక్షకు మధ్యన 4 నుండి 5 రోజుల గ్యాప్ ఉండడం వలన సరి అయిన ప్రణాళికను తయారు చేసుకొని,చిత్త శుద్ధితో అమలు పరిస్తే 100 శాతం లక్ష్యం చేరుకోవడం సులభతరం అవుతుందని పాఠశాలప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. గురువారం అమరవాయిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు.ప్రీ ఫైనల్ పరీక్షల్లో 89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు ఫలితాలు విశ్లేషించారు. పరీక్షల ప్రారంభానికి ముందు ఉన్న 15 రోజుల గ్యాప్ పీరియడ్ లో పరీక్షలు జరుగుతున్న సమయంలో ఉన్న 24 రోజుల గ్యాప్ పీరియడ్ ను సద్వినియోగ పరచుకొనుటకు గానూ అధికారులు సూచించిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను తల్లి దండ్రులకు,విద్యార్థులకు తెలియజేసి వాటిని సమర్థవంతంగా అమలు చేయుటకు సహకరించి ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేయాలని అన్నారు.పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ముగిసే వరకు ప్రతి రోజూ మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుందని,ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి 9 వరకు,సాయంత్రం 4.15 నుండి 6.15 వరకు మూడు గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని,సాయంత్రం వేళ ప్రభుత్వం అందిస్తున్న రుచికరమైన స్నాక్స్ సరఫరా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణు,ఋషి రాజు,సరిత,అరుణ, ఆనంద్,ఈరన్నలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు గొప్ప అవకాశం



చిన్న శంకరంపేట ఫిబ్రవరి 26( జనం సాక్షి) మోడల్ స్కూల్ శంకరంపేట్ కు చెందిన ఉపాధ్యాయ బృందం తెలంగాణ మోడల్ స్కూల్ లో 6 వ తరగతిలో చేరడానికి ప్రవేశ పరీక్ష వ్రాయడానికి ఈనెల 28 వ తేదీ చివరి రోజు అని, ఈ పాఠశాలలో చేరితే విద్యార్థులకు 12 వ తరగతి వరకు ఉచిత విద్యతో పాటు వొకేషనల్ కోర్స్ లు కూడా ఉంటాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గజగట్లపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ మోడల్ స్కూల్ యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. హెడ్మాస్టర్ గాలయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పర్యవేక్షణ కమిటీ ఎన్నిక




చిన్న శంకరంపేట ఫిబ్రవరి 26 (జనం సాక్షి)

చందాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ, సహాయ కమిటీని ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ శేఖర్, అంగన్వాడీ టీచర్ స్వప్న, వార్డు మెంబర్లు తుడుం సిద్ది రాములు,తలారి సిద్దమ్మ, రిటైర్డ్ ఎంప్లాయ్ పండరి గౌడ్, స్కూల్ హెచ్ఎం పరమేశ్వర్ రెడ్డి,ఆశ వర్కర్ ఏసు మని, ఆయా స్వరూప,వివో ప్రతినిధులు గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య

చిన్న శంకరం పేట ఫిబ్రవరి 26( జనం సాక్షి) శంకరంపేట గ్రామానికి చెందిన జల సునీల్ భార్య జల శ్రీలత ఇంట్లో ఉరివేసుకొని చనిపోయింది. పాతూరు గ్రామానికి చెందిన సుంకరి సిద్దయ్య కూతురు శ్రీలతను 9 సంవత్సరాల క్రితం శంకరంపేట గ్రామానికి చెందిన జల సునీల్ కు ఇచ్చి వివాహం జరిపించినారు.వారికి ఇద్దరు పిల్లలు సంతానం కలరు తేదీ 26 /2/ 2026 నాడు మధ్యాహ్నం ఒంటిగంటకు జల శ్రీలత వారి ఇంట్లో ఎవరు లేకుండా చూసి ఇంట్లో చున్నితో ఉరి వేసుకుని చనిపోయింది శ్రీలత తండ్రి సుంకర సిద్దయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై నారాయణ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందించాలి

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) : అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సిద్దిపేట అర్బన్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. దరఖాస్తులు పెండింగ్లో ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దరఖాస్తుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారికి గౌరవం ఇవ్వాలన్నారు. వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తో పాటు అన్ని రకాల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని సూచించారు.



# మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం : టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట ఫిబ్రవరి 26(జనం సాక్షి)
మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మాల జగ్గారెడ్డి అన్నారు. గురువారం సదాశివపేట మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించునున్న మహిళ సమైక్య భవన నిర్మాణ పనులకు టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆత్మగౌరవంగా ఉండాలని మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం కల్పించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిందని, మహిళలకు ఉచిత బస్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ , గ్రామ సర్పంచ్ మోహన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్ అమృతమ్మ, ఏపీఎం శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కిష్టమ్మ, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు సురేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జగన్, జమీల్, మహిళా సంఘాల సభ్యులు, యువజన నాయకులు పాల్గొన్నారు.





## రాష్ట్ర స్థాయి ఐఐటీ ర్యాంక్ లు సాధించిన మండల విద్యార్థులు

**- జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలి**
**- పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు**

ఊర్కొండ ఫిబ్రవరి 26, (జనం సాక్షి)
మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలోని మహేశ్వర్ రెడ్డి 9వ,తరగతి అపెక్స్ ఐఐటీ, జెఈఈ నీట్ మరియు ఒలంపియాడ్ రాష్ట్ర స్థాయి టెస్ట్ లో 2వ ర్యాంక్ సాధించాడు. సాయి చరణ్ 8వ, తరగతి జోనల్ 9వ ర్యాంక్ సాధించారు.విద్యార్థుల విజయం పట్ల పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య విద్యార్థులను అభినందించారు. జీవితంలో మరిన్ని విజయాలు సాదించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు మాట్లాడుతూ జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను సాధించే దిశగా ప్రయత్నం చేయాలని తెలిపారు.ఇంతటి విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్ , వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరుమాండ్ల , ఐఐటీ ఉపాధ్యాయులు సిద్దార్థ, ఖాదర్, మల్లేష్ ,అశోక్ ,హాబీ బున్నేసా తదితరులు పాల్గొన్నారు.

## కోహిర్ నూతన మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

**- టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్**



జహీరాబాద్,ఫిబ్రవరి 26(జనం సాక్షి)
జహీరాబాద్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ నివాసంలో కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం అశోక్, వైస్ చైర్మన్ హసన్ జావీద్ లను సన్మానించారు.ఈ సందర్భంగా మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ కోహిర్ పట్టణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మౌలిక సదుపాయాల కల్పన లోను,పట్టణ సుందరీకరణలో నూతన పాలకవర్గం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉండాలన్నారు.ప్రజల సమస్యలను తెలుకొని వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. నాయకులు ముజఫర్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలకు ఈ కేవైసీ చేయిస్తున్న కౌన్సిలర్ మురళి సాగర్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 26 జనంసాక్షి
వనపర్తి పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ మురళి సాగర్, వార్డులోని రైతుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింకుతో, ఈ కేవైసీ ని నమోదు చేయిస్తున్నారు. వార్డు లోని మహిళా సమాఖ్య భవనంలో, వార్డులోని రైతులు పంట అమ్మిన డబ్బులు, బ్యాంకులో జమ అయ్యే లావాదేవీలు, ప్రభుత్వం నుండి వచ్చే రైతు భరోసా, పిఎం కిసాన్ యోజన, వంటి పథకాలు కాక, వృద్ధాప్య, వికలాంగుల, పెన్షన్ డబ్బులను జమ చేసుకునేందుకు, ఖాతాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈకేవైసీలను సంబంధిత వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ ద్వారా నమోదు కార్యక్రమం



చేపట్టారు.రైతులు బ్యాంకుల చుట్టూ వెళ్లకుండా వార్డులోనే కార్యక్రమాన్ని చేపట్టడంతో రైతులు,ప్రజలు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల చెంతకి.. పేట రూరల్ పోలీసులు

నారాయణపేట ఫిబ్రవరి 26(జనం సాక్షి):ప్రజల చెంతకు పోలీసులు కార్యక్రమాన్ని గురువారం నారాయణపేట రూరల్ పోలీసులు అమలు చేశారు. నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోట కొండ గ్రామంలో చోటుచేసు కున్న అగ్ని ప్రమాద ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి ఘటన స్థలంలోనే కేసు నమోదు చేశారు.కోటకొండ గ్రామానికి చెందిన మూడింట్ల కృష్ణకు చెందిన టి ఎస్ ఓ జి యు ఏ 4941 నంబర్ గల ఆటోను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టి కాల్చివేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలిసిన వెంటనే రూరల్ ఎస్సై రాముడు సంఘటనా స్థలానికి చేరు కుని బాధితుడితో మాట్లాడి వివరాలు సేకరించారు. బాధితుడి నుంచి పిటిషన్ స్వీకరించి, అక్కడికక్కడే కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. ఘటనకు సంబంధించి అన్ని



కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై రాముడు తెలిపారు. ఆటోకు నిప్పు పెట్టిన వ్యక్తు లను త్వరలోనే గుర్తించి పట్టుకుని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆస్తుల రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

## కాలం చెల్లిన జీవోను సవరించాలి

మక్తల్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో హేతుబద్దీకరణ చెయ్యాలని



ఆలోచించినందున వెంటనే అందుకు అనుగుణంగా కాలం చెల్లిన జీవో 25 ను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సవరించి కొత్త జీవో విడుదల చేయాలని తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ రవీందర్ డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడినీ కేటాయించాలని, ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలి అనే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా 1:19 ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలని పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూస్తేనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు దీర్ఘకాల సెలవులు పెట్టిన సందర్భంలో వారి స్థానంలో అర్హత గల వారిని ప్రత్యేక వాలంటీర్లుగా నియమించాలని దీనివల్ల విద్య బోధనకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఉంటుందని తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో కచ్చితంగా పిఈటిలను నియమించాలని పెండింగ్ లో ఉన్న పిఆర్సి, డి. ఏ లను త్వరగా ప్రకటించాలని కోరారు.

## ఇంగ్లీష్ భాషలో పట్టుతో ఆత్మవిశ్వాసం

మల్దకల్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి)మండల కేంద్రంలోనిపియం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ అధికారుల ఆదేశాలతో పి.యం శ్రీ పాఠశాలలో నిర్వహించ వలసిన కార్యక్రమాలలో భాగముగా గురువారంఇంగ్లీష్ భాషలో స్పెల్ బీ కార్యక్రమం నిర్వహించారు.పాఠశాలలోని ఆరు ఏడు ఎనిమిది తొమ్మిదో తరగతి విద్యార్థులు చాలా చక్కగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో విజేతలుగా షర్మిల,మోహన్ కుమార్, శ్రావణి,నవతేజ్, నాగచైతన్యలు నిలవడం జరిగింది.
ఈ కార్యక్రమం ఇంగ్లీష్ ఉపాధ్యాయులైన రాజేశ్వర్ రెడ్డి, రమణమ్మ,జయమ్మ ఆధ్వర్యంలో



విజయవంతంగా జరిగింది.విజేతలను ప్రధానోపాధ్యాయులు జి సురేష్ మిగతా ఉపాధ్యాయులు అభినందించారు. సురేష్ మాట్లాడుతూ ఇంగ్లీష్ అనేది అంతర్జాతీయ భాష ఈ భాషను నేర్చుకోవడం వల్ల ప్రపంచంలోని నలుమూలల విజ్ఞానం నేర్చుకునే అవకాశం లభిస్తుందనీ,ఇంగ్లీషు భాషలో పట్టు సాధించడం ద్వారా ఆత్మవిశ్వాసము తద్వారా ఎన్నో విద్య ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.

# శ్రీగురుపీఠంలో భక్తజనం పూజలు



శివ్వంపేట ఫిబ్రవరి 26 జనంసాక్షి : శివ్వంపేట మండల గూడూరు గ్రామ శివారులో వెలసిన శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గురువారం శ్రీదత్తాత్రేయ మహాస్వామికి అలాగే శ్రీషిరిడి సాయినాథునికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబాకు అభిషేకం, విష్ణు సహస్రనామం, అనంతరం సాయినాథునికి అభిషేకం అష్టోత్తర అర్చనలను గురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి, ఆశిష్ తివారి ల నేతృత్వంలో వైభవోపేతంగా జరిగాయి. ఈ సమయంలో ట్రస్ట్ సభ్యులు,సహాదాతలు యొక్క గోత్ర నామాలతో సంకల్ప పూజ నిర్వహించారు. శ్రీదత్తాత్రేయ పంచాయతనా మహాస్వామి గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, మంగళహారతి సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి, సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి, రాత్రి 8 గంటల 30 నిమిషాలకు సేజ్ హారతి చేపట్టినట్లు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ తెలిపారు. పూజలు ముగిసిన తర్వాత భక్తులకు, ప్రజలకు ఆధ్యాత్మిక సూక్తులు వినిపించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు శ్రీగురుపీఠం ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జిన్నారం పెద్దగోని సూర్యకుమార్ గౌడ్, జిన్నారం స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి యాదవ్ వీరాస్వామి,కిషన్ నాయక్, స్వామివారి సేవకులు కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, విశ్వశ్రీ లా ఛాంబర్స్ సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.



## భవిత సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 26 జనం సాక్షి.
శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణ సమీపం నందు భవిత సెంటర్ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సుజాత రాజశేఖర్ శంకుస్థాపన చేశారు. ఈ భవిత భవన నిర్మాణానికి 8 లక్షల రూపాయలు మంజురయ్యాయని సర్పంచు పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణం త్వరలోనే పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని వారు సూచించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తోడ్పడతామని గ్రామ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయులు నరేష్,ఉప సర్పంచ్ భరత్ కుమార్, వార్డు మెంబర్ రాముడు, తిరుపతయ్య, కురుమయ్య, శేఖర్, వీరబ్రహ్మం, హరీష్, భాస్కర్, కిషోర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి పరీక్ష






అచ్చంపేట ఫిబ్రవరి 25 (జనం సాక్షి ) అచ్చంపేట సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష అన్ని మండలాలకు చెందిన దాదాపు 107 మంది ఆటో,లారీ, క్యాబ్ మొదలగు డ్రైవర్లు ఉచిత పరీక్షను సద్వినియోగం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాసులు, అచ్చంపేట సీఐ నాగరాజు, అచ్చంపేట ఎస్సై కె.సద్దాం హుస్సేన్, ఇతర సబ్ డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు. అచ్చంపేట లో, శివాని ఆప్టికల్‌కు చెందిన ఆప్టిమెట్రీషియన్ లింగా రెడ్డి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.

## ప్రశాంతంగా రెండవ సంవత్సరం పరీక్షలు

మల్దకల్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి)మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా గురువారం రెండవ సంవత్సరం తెలుగు,హిందీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు సిఎస్ నరసింహులు,డిపార్ట్మెంటల్ అధికారి శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం తెలుగు,హిందీ పరీక్షలకుగాను మొత్తం 65 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 64 మంది హాజరైనట్లు ఒకరు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు.

## మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియాకు భీష్మరాజ్ ఫౌండేషన్ విరాళం

నారాయణపేట ఫిబ్రవరి 26(జనం సాక్షి):నారాయణపేట మండలం కొలం పల్లి ఉన్న మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియా, కొలం పల్లి విద్యార్థుల కోసం 85 వేల చెక్కును ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి విరాళంఅందించారు. ఈ సందర్భంగా సయ్యద్ అహ్మద్ హుసైనీ మాట్లాడు తూ,విద్యార్థులకు ఆధునిక యుగానికి అనుగుణంగా కంప్యూటర్ విద్యను అందించేందుకు ఫౌండేషన్ అందించిన ?85 వేల ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగ కరమని తెలిపారు. ఈ సహా యానికి భిష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్‌కుమార్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.భిష్మరాజ్ ఫౌండేషన్ నారాయణపేట జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవలందిస్తోందని, ఇది అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో ఫౌండేషన్ ప్రతి నిధులు మరియు స్థానిక కొలం పల్లి నాయకులు పాల్గొన్నారు



## 20 ఏళ్ల తర్వాత అంగన్వాడి భవనానికి విద్యుత్ కనెక్షన్

వెల్దండ ఫిబ్రవరి 26 ( జనంసాక్షి ) : నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం చెరుకూరు గ్రామంలోని అంగన్వాడి భవనానికి 20 ఏళ్లుగా విద్యుత్ కనెక్షన్ లేక చిన్నారులు చివర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు దాతృత్వంతో అంగన్వాడి భవనానికి గురువారం విద్యుత్ కనెక్షన్ ను ఏర్పాటు చేశారు. అలాగే విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, ప్రీ స్కూల్ విద్యార్థులకు కుర్చీలు, ఆట వస్తువులు, బొమ్మలు మరియు ఫర్నిచర్ కిటికీలు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండల్, వార్డు సభ్యులు రమేష్, లాలయ్య, అంగన్వాడీ టీచర్ లక్ష్మమ్మ, ఆయా సాబేర, జంగయ్య, శ్రీను, సందీప్, బాలకృష్ణ, బిక్షపతి, సాయి, కొండల్, పురుగుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణాకు చెక్

## తహశీల్దార్ శ్రీనివాస్



కృష్ణ, ఫిబ్రవరి 26 (జనం సాక్షి ) : కృష్ణ మండలం పరిధిలోని కృష్ణ నది నుండి ఇసుక అక్రమరవాణా కు చెక్ పెట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు..అందుకోసం గ్రామ పాలన అధికారులను, (జిపివో ) రెవెన్యూ సహాయకులను, రోజువారీగా నిధులు నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. జిపిఓ సి రాజేశ్వరి, ముస్క మల్లప్ప వీఆర్ఏ కృష్ణ రైల్వే బ్రిడ్జ్ దగ్గర, పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్ గౌడ్ మండల గిర్దావరి. తిరుపతయ్య జిపిఓ, నరసప్ప వీఆర్ఏ గురజాల గ్రామ శివారు నది. గుడేబల్లూర్ శివారులోని ఒంకారేశ్వర ఆశ్రమం కు, ఆంజనేయులు జిపిఓ, కావలి తిమ్మన్న వీఆర్ఏ, వెంకటయ్య జిపిఓ తిమ్మన్న గుడేబల్లూర్ వీఆర్ఏ, పర్యవేక్షణ అధికారి మదన్మోహన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్, సునీత జిపిఓ, బాలరాజు జిపిఓ, జవాన్ తిమ్మన్న వీఆర్ఏ లకు ముదుమల్ కృష్ణ నది, పర్యవేక్షణ అధికారి మదన్ మోహన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ నియమించినట్లు తెలిపారు.

# ఘనంగా డీకే.స్నిగ్ధ రెడ్డి జన్మదిన వేడుకలు

మల్దకల్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి)మండల పరిధిలోనినాగర్ దొడ్డి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థి విద్యార్థినీలకు నోట్ బుక్స్,పెన్నులు అందజేశారు.నాగర్ దొడ్డి తిరుమల్ అద్వర్యంలో డీకే. స్నిగ్ధ రెడ్డిజన్మదినం సందర్భంగా గురువారం నాగర్ దొడ్డి ప్రభుత్వ పాఠశాలలో బీజేపీ జిల్లా ఇంచార్జి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్నిగ్ధ రెడ్డి యూత్ తిరుమల్,శేఖర్, శివ,పాఠశాల విద్యార్థులు, విద్యార్థినీయులు,తదితరులు పాల్గొన్నారు.





## కరాటేలో కొల్చారం కస్తూరిబా పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కొల్చారం, ఫిబ్రవరి 26 (జనం సాక్షి): కొల్చారం కస్తూరిబా పాఠశాలలో కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులకు కరాటే బెల్ట్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగింది. ఈ కరాటే పరీక్షలలో సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కరాటే పరీక్షలకు ముఖ్య అతిథిగా కొల్చారం మండలం ఎంఈఓ ఉమారాణి గారు చేయడం జరిగింది. కరాటే లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎంఈఓ ఉమారాణి చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కరాటే పరీక్షలకు ఎగ్జామ్ అయినారుగా సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ వ్యవహరించగా అబ్జర్వర్లుగా నాగేందర్, దినకర్, భూపాల్, గణేష్ పాల్గొన్నారు. ఈ విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా కేజీబీవీపీ పాఠశాలలో స్థానిక కరాటే మాస్టర్ మల్లేశం వద్ద శిక్షణ పొందుతున్నారు. పాఠశాల ఎస్ఓ ధరణి మరియు పి ఈ టి స్వప్న పాల్గొన్నారు. అనంతరం ఎంఈఓ ఉమారాణి మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలకు కరాటే ఎంతో అవసరం అని తెలిపారు.

## చెరువుకుంటలు కబ్జాపై తాహసిల్దార్‌కు ఫిర్యాదు




చిన్న శంకరంపేట ఫిబ్రవరి 26 (జనం సాక్షి) మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో గల కావేరి పరిశ్రమ పక్కనే ఉన్న చెరువు కుంటలను అక్రమంగా మట్టి డస్ట్‌తో నింపి ఆక్రమిస్తున్నారని పరిశ్రమ పరిధిలో ఉన్న అంబారెడ్డి చెరువు పాట్రోనుకుంటా జేజేలు కుంట మహమ్మదీయుల కుంట. లంబడోనికుంట ఈ కుంటలు అలుగులు ఆనకట్టలు మొత్తం డస్ట్ తో నింపి కాలుష్యానికి పాల్పడుతున్నారని . ఉపసర్పంచ్ పెద్ద అక్బర్ తెలిపారు ఈ విషయం కంపెనీ యాజమాన్యానికి తెలియజేసినప్పటికీ వారు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఇది పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుందని అధికారుల ద్వారా స్థల పరిశీలన చేయించి చెరువు కుంటలను కాపాడి తగిన చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ మాలతికి వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ఫిర్యాదు చేసిన వాళ్లలో మహమ్మద్ లేకత్. తాళ్ల వినయ్ గౌడ్. బోసి పల్లి స్వామి. ఎర్ర చిలుకయ్య. పోచయ్య. బాలయ్య. శ్రీను. కిష్టయ్య తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిని కలిసిన భాజపా నాయకులు

అమీన్పూర్, ఫిబ్రవరి 26(జనం సాక్షి)
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, అమీన్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు గురువారం కలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ కేంద్ర మంత్రిని కలవడంపై నియోజకవర్గంలో ఆసక్తికరమైన చర్చలు జరుగుతున్నాయి. సత్యనారాయణ మాత్రం మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.



# ఘనంగా విశ్వకర్మ దిశా దశ చైతన్య యాత్ర ప్రారంభం

**ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహాచారి ఆధ్వర్యంలో ప్రారంభించిన విశ్వకర్మ దిషాదశ చైతన్య యాత్ర కార్యక్రమం**

**విశ్వకర్మల సమస్యలు ప్రభుత్వశీ దృష్టికి తీసుకెళ్లేందుకు కదిలిన చైతన్య రథం**

**అంతారం నుండి మంచిర్యాలకు బయలుదేరిన చైతన్య రథయాత్ర**

**33 జిల్లాల్లో తిరగనున్న చైతన్య రథం్న**

**33 జిల్లాల చైతన్యయాత్ర అనంతరం హైదరాబాద్ నడిబొడ్డున ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ**



కౌడిపల్లి ఫిబ్రవరి 26,(జనంసాక్షి)
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం అంతారం గ్రామంలో ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొం డోజు నరసింహ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ దిశా దశ చైతన్య యాత్ర కార్యక్రమశీ ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, రాష్ట్ర మనుమయ సంఘం అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, చిలిప్ చెడు ఎస్ఐ నర్సింలు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వాన్ని సృష్టించిన విశ్వకర్మలు కొన్ని వందల సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు గతంలో ఎంతోమంది నాయకులు, విశ్వకర్మ పెద్దలు వారు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఏనాడు వారి సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. విశ్వకర్మ జాతిలో ఎంతోమంది పెద్దలు రాష్ట్ర నాయకులు ఉన్న జాతికి మెలు చేసేవారు కొందరే అన్నారు.ఆ కొందరిలో ఒకరే కొండోజు నరసింహ చారి అని కొనియాడారు. విశ్వకర్మ జాతి కోసం గత పదిహేళ్లుగా ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ప్రారంభించి విశ్వకర్మ జాతీయుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఇలాంటి వారు మన జాతిలో జన్మించడం విశ్వకర్మ జాతి చేసుకున్న అదృష్టమని అన్నారు.



అనంతరం కొండోజు నరసింహ చారి, మాట్లాడుతూ విశ్వకర్మ జాతి కోసం విశ్వకర్మ దిశ దశ చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇట్టి చైతన్య యాత్ర ని 33 జిల్లాల్లో తిప్పుతూ ప్రతి జిల్లాలో విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. 411 యాక్టులో సవరణ జరిగే వరకూ ఫారెస్ట్ అధికారులతో వడ్రంగి సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు విశ్వకర్మ దిశ దశ చైతన్యయాత్ర కొనసాగుతూనే ఉంటుందన్నారు. స్వర్ణకారుల వద్ద ఎక్కడైనా అక్రమ దొంగ బంగారం కొన్నారంటూ పోలీసులు భయభ్రాంతులకు గురిచేసి రికవరీలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ దిశా దశ చైతన్య యాత్ర రాష్ట్ర యువజన అధ్యక్షులు అనంతోజు నాగరాజు చారి, గంధాల శ్రీనివాస్ చారి, మేడోజు రామరాజు చారి, బిచ్కుంద స్వర్ణకార సంఘం అధ్యక్షులు కృష్ణ చారి, సుంకోజు రమేష్ చారి, కరుణాకర్ చారి, నరేందర్ చారి, సంగమేశ్వర్ చారి, శివ కుమార్ చారి, కమ్మరి కిష్టయ్య చారి, నిరంజన్ చారి, విరాట్ చారి, గోవింద్ చారి,తో పాటు గ్రామ ప్రజలు పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమావేశం

**హనుమంతరావుకి, జెట్టి కుసుమ కుమార్‌కి రాజ్యసభ ఇవ్వాలని వినతి**

సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 26 (జనం సాక్షి)
ఢిల్లీలోఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను గురువారం కలిసిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలంగాణలోని తాజా రాజకీయ పరిణామాల పై చర్చించిన జగ్గారెడ్డి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల పై చర్చ హనుమంతరావుకి, జెట్టి కుసుమ కుమార్ కి రాజ్యసభ ఇవ్వాలని కోరారు. జగ్గారెడ్డి కాంగ్రెస్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ లో రాజ్యసభ ఖాళీ అయిన స్థానాలు సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్, నటరాజ్ ఇన్చార్జ్ తో కూడా మాట్లాడాను తెలిపారు.
రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారు. మల్లికార్జున కలిసి వి హనుమంతరావుకి. జెట్టి కుసుమ కుమార్‌కి రాజ్యసభ ఇవ్వాలని కోరాను. వారికి రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరాను జెట్టి



కుసుమ కుమార్ యూత్ కాంగ్రెస్ లీడర్ , స్టూడెంట్ లీడర్ కమ్మ సామాజిక నుంచి ఉన్నాడు.. కమ్మ నాయకుడుగా అవకాశం ఇవ్వాలని కోరాను జెట్టి కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్, వల్ల కుటుంబం నుంచి అందరు కాంగ్రెస్‌లోనే ఉన్నారు. హనుమంతరావు తెలంగాణలో అనేక ముఖ్యమంత్రులతో పని చేశారు. మూడు సార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారురాజీవ్ గాంధీ , సోనియాగాంధీ ఆయనకు అవకాశాలు ఇచ్చారు వయసులో పెద్ద వ్యక్తి చురుకైన వ్యక్తి కాబట్టి మరో సారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఖర్గే కమిటీలో చర్చిస్తామని హామీ ఇచ్చారు .రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తాం... అని తెలిపారు.

## ఘనంగా ఊర లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్స వాలు

నారాయణపేట ఫిబ్రవరి 26(జనం సాక్షి):నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో గురువారం ఊర లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఉదయం శాస్త్రోక్తంగా అమ్మవారి విగ్రహానికి వేద పండితులు ప్రాణ ప్రతిష్ఠ చేశారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేసి పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ ఆడపడుచులు,మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.అనంతరం నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

**- హాజరు శాతం 98.03% నమోదు**

సంగారెడ్డి, టౌన్ ఫిబ్రవరి 26 ( జనం సాక్షి)
ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా గురువారం ద్వితీయ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత భాషా పేపర్ల పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ గురువారం తెలిపారు.
మొత్తం 15,515 మంది విద్యార్థులకు గాను 15,209 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో జనరల్ కోర్సుకు చెందిన 14,296 మంది, వృత్తి (వొకేషనల్) కోర్సుకు చెందిన 913 మంది విద్యార్థులు హాజరైనారని తెలిపారు.మొత్తం 306 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, అందులో జనరల్ కోర్సుకు చెందిన 259 మంది, వృత్తి కోర్సుకు చెందిన 47 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం హాజరు శాతం 98.03% నమోదైందనీ,ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు.
పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు కన్వీనర్/డీఐఈఓ 2 పరీక్ష కేంద్రాలను, డీఈసీ సభ్యులు 11 కేంద్రాలను, హెచ్‌పీసీ సభ్యులు 5 కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్లు 14 కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్లు 8 కేంద్రాలను తనిఖీ చేసినట్లు గోవింద్ రామ్ తెలిపారు.

# మెదక్‌లో భాజా సే ఇండియా బగ్గీల పోటీలు అభినందనీయం

## మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు




నర్సాపూర్. ఫిబ్రవరి26 (జనంసాక్షి) భాజా సే ఇండియా బగ్గీల పోటీలు మెదక్ జిల్లా బి వి ఆర్ ఐ టి లో నిర్వహించడం ఎంతో అభినందనీయమని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి లో నిర్వహిస్తున్న భాజాసే ఇండియా బగ్గీల పోటీలను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు. అదనపు ఎస్పీ మహేందర్ తో కలిసి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు దిశా నిర్దేశం ఉద్యోగ కల్పన వంటి ఖర్చుతో కూడిన పోటీలు నిర్వహిస్తున్న బి వి ఆర్ ఐ టి కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అనంతరం భాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ వారితో వివరాలు, నిర్వహణ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు అంతకుముందు నిర్వాకులు
మెకానికల్ బాజా సే ఇండియా 2026 ఈవెంట్ లో బగ్గీల టెక్నికల్ విషయాలపై పరిశీలన చేశారు. ఈ సందర్భంగామెకానికల్ బాజా సే ఇండియా 2026 కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్ మాట్లాడుతూ గురువారం బాజా సే ఇండియా కార్యక్రమంలో పలు ఈవెంట్లు నిర్వహించ మన్నారు. బగ్గిలకు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్,బ్రేక్ టెస్ట్, స్టాటిక్ ఈవెంట్లు డిజైన్,సిఏఈ, ద్రోణాచార్య ఈవెంట్, వాలిడేషన్ ఈవెంట్, డైనమిక్ ఈవెంట్లు, యాక్సిలరేషన్ ఈవెంట్,స్లైడ్ పుల్ వంటి ఈవెంట్లు నిర్వహించామన్నారు. రేసింగ్ ద్వారావిద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం సాగుతుందని అన్నారు. ఈ సీజన్‌లో నూతనంగా హోండా జీఎక్స్ 430 ఇంజిన్ నుప్రవేశపెట్టామన్నారు.మెకానికల్ బాజా సే ఇండియా 2026 థీమ్ “టార్క్ నుండి విజయం వరకు అనే ముఖ్య ఉద్దేశంతో నిర్వహించబడుతుందన్నారు ఈ పోటీలకు దిశా నిర్దేశం చేస్తూ వర్క్‌షాప్‌లలో ఇది కేవలం ట్రాక్‌పై పోటీ కాదని భవిష్యత్తు ఇంజినీర్లను, బాధ్యతాయుత నాయకులను తయారు చేసే వేదిక గా బి వి ఆర్ ఐ టి చిరస్మరణీయంగా నిలుస్తుందనితెలిపారు.ఈ పోటీలలో ఈసారి తెలంగాణ రాష్ట్రం నుంచి 10 ప్రతిభావంతమైన జట్లు పోటీలో పాల్గొంటున్నాయి. ఈ పోటీల్లోఅత్యుత్తమంగా నిలిచే జట్టుకు తెలంగాణ గౌరవము ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కారం అందజేయబడుతుందనితెలిపారు .అనంతరంజాయింట్ కన్వీనర్ డా. వి. మురళి కృష్ణ మాట్లాడుతూ ఉత్కంఠ భరితమైన టెక్నికల్ ఇన్‌స్పెక్షన్, బ్రేక్ టెస్ట్ ,యాక్సిలరేషన్. స్లైడ్ పుల్ వంటి డైనమిక్ పరీక్షల్లో 10 జట్లు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో
శ్రీబాల్‌రాజ్ సుబ్రమణ్యం, బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, డాక్టర్ కె .సి ఓరా, అడ్వైసర్, బాజా సే ఇండియా, శ్రీ లలితా పాత్ర, ప్రణవ్, జోయెల్ థామస్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే, కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ఏజీఎం కాంతారావు మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, బాజా స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



పుల్కల్ ఫిబ్రవరి 26 ( జనం సాక్షి): అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని సీనియర్ నాయకులు బోయిన శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఆందోల్ నియోజకవర్గం ను ఎడ్యుకేషన్ హబ్ గా తయారుచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పార్టీలకతీతంగా పుల్కల్ గ్రామానికి చెందిన కంకోల్ మీనా భరత్ లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు.ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో గురువారం గృహప్రవేశం చేశారు.గృహప్రవేశం కార్యక్రమానికి పార్టీలకతీతంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల పోచయ్య హాజరయ్యారు.

# ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు















కోహెడ ఫిబ్రవరి 26:( జనంసాక్షి): మండలంలోని వింజపల్లి గ్రామం మోయతుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఐదు బొలెరో వాహనాలు , ఇసుక లోడ్ తో అక్రమంగా రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో వింజపల్లి గ్రామానికి వెళ్లగాఎదురుగా ఐదు బొలెరో వాహనాలు ఇసుక లోడ్ తో వస్తున్నవి బొలెరో శంకర్ తండ్రి కనకయ్య గ్రామం వింజపల్లి గ్రామం కోహెడ మండలం, బొలెరో నంబర్ టీజీ36-టి-2367, గీ కురు అజయ్ తండ్రి స్వామి వింజపల్లి గ్రామం కోహెడ మండలం, బొలెరో నంబర్ టీజీ36-టి-0533, గర్రెపల్లి శ్రావణ్ తండ్రి రాములు, వింజపల్లి గ్రామం కోహెడ మండలం,బొలెరో నంబర్ టీజీ36-టి-2812, ద్యాగటి సాగర్ తండ్రి వెంకయ్య వింజపల్లి గ్రామం కోహెడ మండలం,బొలెరో నంబర్ టీజీ36-టి-3153, గర్రెపల్లి సాయి తేజ తండ్రి వీరయ్య వింజపల్లి గ్రామం కోహెడ మండలానికి చెందిన వారి వాహనాలను పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు . ఈ సందర్భంగా కోహెడ ఎస్సై పి అభిలాష్ మాట్లాడుతూ ఎవరైనా ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజల సొమ్మును పాయసంల మింగేస్తున్న అవినీతి అధికారులు




గద్వాల టౌన్ ఫిబ్రవరి 26 జనంసాక్షి
గద్వాల పట్టణంలోని తహసీల్దార్ రెవిన్యూ కార్యాలయంలో భారీగా అవినీతి జరుగుతున్నట్టు సమాచారం.ప్రతి పనికి డబ్బులు వసూళ్లు చేస్తున్న కొంతమంది అవినీతి ఆర్ఐ అధికారులు.డబ్బు ఇవ్వకపోతే పక్కన పడేస్తున్న ఫైలు. కళ్యాణ లక్ష్మికి 1000 రూపాయలు, బర్త్ సర్టిఫికెట్ కు 500 రూపాయలు, ఫ్యామిలీ నెంబర్ కు 1000 రూపాయలు, ఈ డబ్ల్యూ ఎస్ కు 500 నుండి 2000 రూపాయల, స్థలాలను బట్టి మోటివేషన్ కు 50వేల నుండి లక్షల రూపాయల వరకు భారీ మొత్తంలో పైసలు ఇస్తేనే ఫైలు కదిలేది సంతకం పెట్టేది అంటున్న ఆ అధికారి.ప్రజల సొమ్మును పాయసంల మింగేస్తున్న ఆ అవినీతి అధికారులపై ఏసిబికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం.

# కల్వరాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేసిన తహసీల్దార్ వరలక్ష్మి



వీపనగండ్ల ఫిబ్రవరి 27(జనం సాక్షి) : వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో మండల తహసిల్దార్ వరలక్ష్మి ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక గురించి సర్వే నిర్వహించడం జరిగింది.ఇందిరమ్మ కమిటీ సభ్యులు 60 మంది లబ్ధిదారుల ను ఎంపిక చేయడం జరిగింది.గ్రామంలో 46 ఇండ్లు మంజూరు కావడంతో సర్వే నిర్వహించి అర్హులైన వారికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, సర్పంచ్ బండారి రాముడు, ఉప సర్పంచ్ తడకల రంగమ్మ వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రాజయ్య, చక్ర వెంకటేష్,చింతల దయాకర్,తడకల నారాయణ, శేఖర్, వరికుప్పల మన్యం తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 26 : చేర్యాల మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ ఆకునూరులోని 1,2వ వార్డు అంగడి బజారు ప్రాంతంలో గ్రామ పంచాయతీ నిధులు రూ.3 లక్షల వ్యయంతో నిర్మించే మురికి కాలువల నిర్మాణానికి గురువారం సర్పంచ్ కొమ్ము రవి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కదారి పల్లవి, వార్డు సభ్యురాలు నూనె శేఖర్, అందె లక్ష్మీ, సూర అనిత, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి హైమద్, గణపురం బాలనరసమ్మ, భూమని భాస్కర్, సుంచు హేమ, మంతపురి భాగ్య, స్వర్గం రాజేష్, పంచాయతీ కార్యదర్శి కరీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# గాడిదలపై దర్జాగా..

## రంగంలోకి అధికారులు.. 26 ఇసుక కుప్పలు సీజ్



**పాపన్నపేట, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** నూతన ఆలోచనలతో అక్రమార్కులు నయా దోపిడీకి నడుం బిగించారు.గురువారం గాజులగూడెం లో రెవెన్యూ,పోలీస్ అధికారులు అనుమతి లేని 26 ఇసుక కుప్పలను గుర్తించి సీజ్ చేశారు. సుమారు 260 ట్రాక్టర్ల ఇసుక నిల్వలు ఉంటుందన్నారు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఆర్ఐ సత్తు స్వామి క్షేత్రస్థాయిలో తిరిగి గాడిద ల సహాయంతో ఇసుక దందా జరుగుతున్నట్లు గుర్తించారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆత్మకూరు మున్సిపాలిటీలో అభివృద్ధిపై సమీక్ష




**అమరచింత (జనంసాక్షి) :** శానిటేషన్, డ్రైనేజీ, తాగు నీరు, స్ట్రీట్ లైట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ ఉండాలని రాష్ట్ర క్రీడా, యువజన సర్వీసుల, పాడి పరిశ్రమల పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని, పట్టణాభివృద్ధికి రాజకీయాలు వద్దని అన్నారు. 'అన్ని వార్డులు నాకు సమానం. రాజకీయాలకతీ తంగా అభివృద్ధి చేసుకోవాలి. మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి. వర్క్‌ను విభజించి పని చేసుకోవాలి. ఆత్మకూరు అభివృద్ధి చెందుతుందని ప్రజలకు తెలిసేలా స్పష్టంగా కనపడాలి' అని అన్నారు. వార్డు సభ్యులకు, వార్డు ఆఫీసర్లకు ఆయా వార్డుల మీద పట్టు ఉండాలని సూచించారు. అధికారులు, కౌన్సిలర్లు ఆత్మకూరు ప్రజల కోసం పని చేయాలన్నారు. ప్రతివారం కమిషనర్‌ను అభివృద్ధి పనులను అడుగుతానని, అభివృద్ధికి ఎన్ని నిధులైనా తెస్తానని చెప్పారు. జూరాలపై వంతెన నిర్మాణం పూర్తయితే రవాణా సౌకర్యం పెరుగుతుందని, తద్వారా రెవిన్యూ జనరేట్ అవుతుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో ముఖాలు చూసి బొట్లు పెట్టవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్ పర్సన్ శ్రీనివాసులు, వనపర్తి అడిషనల్ కలెక్టర్ యాదయ్య , ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ శశిధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు విధి రాత కాదు.. నిర్లక్ష్య ఫలితమే

## అరైవ్ ఆలైవ్ అవగాహనలో ఎస్పీ శ్రీనివాస రావు



**నర్సాపూర్ (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదాలు విధి రాత కాదని, మన నిర్లక్ష్య ఫలితమేనని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో ఎవ్వరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లాలోని నర్సాపూర్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో బీవీఆర్ఐటి కళాశాలలో గురువారం నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన దేశంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతున్నాయని అన్నారు. భారతదేశంలో ప్రతిరోజూ సగటున సుమారు 450 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 1.6 లక్షల మంది మృతి చెందగా, సుమారు 3 లక్షల మంది గాయపడ్డారని తెలిపారు. మెదక్ జిల్లాలో గత సంవత్సరం 287 మంది మృతి చెందగా, 631 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాకుండా, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు ఉందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 60 శాతం ద్విచక్ర వాహనాలకే సంబంధించినవని తెలిపారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అంశాలను జిల్లా ఎస్పీ వివరించారు. ప్రతి సంవత్సరం నమోదయ్యే హత్యల సంఖ్యతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల్లో మరెన్నో రెట్లు ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇటీవల శంకరంపేట్ మండలంలో ఒకే ద్విచక్ర వాహన ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఘటన సమాజానికి గట్టి హెచ్చరికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రమాదాల ముందు ఎవరూ అతీతులు కారని, ప్రముఖ కుటుంబాలు కూడా రోడ్డు ప్రమాదాల బాధను అనుభవించాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తు వాహన చోదకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి హెల్మెట్లను బహుమతులుగా అందజేశారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రత అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ జాన్ రెడ్డి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్సై రంజిత్ రెడ్డి, బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతరిస్తున్న ఉమ్మడి కుటుంబాలు - పునర్జీవానికి మార్గాలు



ఒకప్పుడు ఉమ్మడి కుటుంబం అంటే భద్రత, ధైర్యం, ఆనందం, పంచుకోవడం, సహకారం, సంస్కారం. ఇంట్లో పెద్దలు మార్గదర్శకులుగా ఉండడం, చిన్నవారికి జీవితమార్గం అయ్యేది కష్టం వచ్చినా ఒంటరితనం తెలియదు "మేమున్నాం" అనే బలమైన ధైర్యం ఉండేది. నేడు సాంకేతిక అభివృద్ధితో మనిషి దగ్గరవ్వాల్సిన బదులు మరింత దూరమవుతు న్నాడు. సౌకర్యం పెరిగింది, సంస్కారం తగ్గింది. స్వేచ్ఛ పెరిగింది, బాధ్యత తగ్గింది. సంబంధాలు ఉన్నాయి, అనుబంధం లేదు. నేను, నా కుటుంబం అనే సంకుచిత భావన మన కుటుంబం, మన బంధాలు అనే విశాల దృష్టిని మింగేసింది. మనిషిలో పెరిగిన ఈర్షాద్వేషాల వలననే ఉమ్మడి కుటుంబాలు అంతరిస్తున్నాయి, రేపటి తరాలు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి అని పుస్తకాలలో మాత్రమే చదువుకుంటారు. ఒకప్పుడు మన కుటుంబం, మన బంధువులు అనేవాళ్ళు. ఇప్పుడు నా కుటుంబం, నా పిల్లలు అంటున్నారు, రేపటి రోజులో ఎవ్వరికి వాళ్లే, భార్య మాట వినని భర్త, భర్త మాట వినని భార్య, తల్లిదండ్రుల మాట వినని పిల్లలు. ఉమ్మడి కుటుంబంలో ఒకరికి కష్టం వచ్చినా, ఆపద కలిగినా, మరేదైనా విపత్కర పరిస్థితి ఎదురైనా అందరు ఒక్కటిగా ఉండి భరోసా నింపేవాళ్లు, మేము ఉన్నాము అనే ధైర్యాన్ని అందించేవాళ్ళు, ఒకప్పుడు గోడలు చిన్నవైనా మనసులు ఆకాశంలా విస్తారంగా ఉండేవి. నేడు గోడలు ఆకాశాన్ని తాకుతున్నా మనసులు సంకుచితమై, తలుపులు మూసుకున్నాయి,

> **రక్తసంబంధం ఎక్కడ ఉన్నా రక్తసంబంధమే కానీ మనస్సులే బలహీనపడ్డాయి, కుటుంబం కూలిపోవడానికి కారణం కాలం ఎంతమాత్రం కాదు, మనిషిలో పెరిగిన 'నేను' అనే అహంకారమే ఉమ్మడి కుటుంబాలు అంతరించ డానికి...**

హృదయాలు తాళం వేసుకున్నాయి. ఒక్కప్పుడు మాటలు మిఠాయిలా ఉండేవి, నవ్వులు దీపాల్లా వెలిగేవి, కలిసి తిన్న అన్నంలో అనుబంధ రుచి ఉండేది. నేడు ఆధునిక సౌకర్యాల మధ్య ఒంటరితనం, నిశ్శబ్దం, దూరం పెరిగింది. ఇల్లు పెద్దదయ్యింది కుటుంబం చిన్నదయ్యింది. ఆధునిక సౌకర్యాలు పెరిగాయి, అనుబంధాలు తగ్గాయి. ఒకప్పుడు పండుగలకి ఇల్లు కిక్కిరిసేది ఇప్పుడు ఫంక్షన్లకు అన్ని అద్దెకు తెచ్చుకొనే కానించేస్తునారు, మేమున్నాం అనే ధైర్యం ఉండేది అనే పరిస్థితి నుంచి నాకు సంబంధం లేదు అనే స్థాయికి వచ్చేశారు. రక్తసంబంధం ఎక్కడ ఉన్నా రక్తసంబంధమే కానీ మనస్సులే బలహీనపడ్డాయి, కుటుంబం కూలిపోవడానికి కారణం కాలం ఎంతమాత్రం కాదు, మనిషిలో పెరిగిన 'నేను' అనే అహంకారమే ఉమ్మడి కుటుంబాలు అంతరించ డానికి. పర్యవసానంగా ఒంటరితనం, విభేదాలు, అసంతృప్తి, భావోద్వేగ శూన్యత. విపరీతధోరణిలు, విపరీతమైన ఆలోచనలు తగ్గించుకుంటే ఉమ్మడి కుటుంబాల వ్యవస్థకు పునరుజ్జీవనం కలిపించవచ్చు. నేను అనే నుంచి మనం అలవాటు నుంచే మొదలవ్వాలి. పెద్దలను గౌరవించడం చిన్నలతో ఓర్పుగా వ్యవహరించడం, ఉన్నది పంచుకోవడం అలవాటు చేయడం, మాటలకంటే మనసుతో మెలగడం ముఖ్యంగా "నా బాధ్యత" అనే భావన పెంచడం, ఇవన్నీ మనం తిరిగి అలవాటు చేసుకుంటే ఉమ్మడి కుటుంబాల విలువ తిరిగి వెలుగులోకి వస్తుంది.

> **అనుబంధం లేదు. నేను, నా కుటుంబం అనే సంకుచిత భావన మన కుటుంబం, మన బంధాలు అనే విశాల దృష్టిని మింగేసింది. మనిషిలో పెరిగిన ఈర్షాద్వేషాల వలననే ఉమ్మడి కుటుంబాలు అంతరిస్తున్నాయి, రేపటి తరాలు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి అని పుస్తకాలలో మాత్రమే చదువుకుంటారు.**



**డాక్టర్ వై.సంజీవ కుమార్,
ఫౌండర్, ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్,
9393613555,
9493613555**